
# అమెరి'కులాసా' కథలు
## – వంగూరి చిట్టెన్‌రాజు





## అమెరికులాసా కథ – 207
## అమెరికామెడీ నాటికోత్సవాలు

అప్పుడప్పుడు నా బుర్ర పాదరసంలా పనిచేస్తుంది. అని నేను అనుకుంటానుకానీ 'అది పాదరసమూ కాదు, గాడిదగుడ్డు పులుసూ కాదు. శుద్ధ వేస్ట్ రసం. డబ్బు దండగ రసం" అనే మా క్వీన్ విక్టోరియా ఉవాచ ఈ సారి కూడా ఉవచించింది. అసలు జరిగినది ఏమిటంటే....మళ్ళీ పవిత్ర భారత దేశం వెళ్ళాలి అని రెండు నెలల క్రితం అనుకోగానే కిందటి సారి వెళ్ళినప్పుడు కాకినాడలో అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు పెట్టేసి తెలుగు సాహిత్యాన్ని మరొక సారి ఉద్ధరించేసిన గాలి ఫీలింగ్ తోటీ, పది లక్షల రూపాయల క్షవరం చేయించుకున్నాను కానీ అదో తుత్తి. మరి ఈ సారి ఎటువంటి సాహిత్య సేవా, తద్వారా మరొకసారి భారత దేశం లో క్షురకర్మ చేయించుకుందామా అని ఆలోచించినప్పుడు తట్టిన ఆలోచన ...నాటికోద్ధరణ. అనగా.....ఇప్పటి దాకా నేను 1968 లోనా మొట్టమొదటి నాటిక 'బామ్మాయణం అను సీతా కల్యాణం" ఏ ముహూర్తాన రాశానో కానీ....అప్పటి నుంచీ ఇప్పటి దాకా సుమారు 30 నాటికలు రాశాను. కానీ మొదటి మూడు నాటికలూ బొంబాయి ఐఐటి కేంపస్ లో మాత్రమే ప్రదర్శనకి నోచుకున్నాయి. ఒకసారి ఇంద్రగంటి శ్రీకాంతశర్మ గారు ఒక నాటిక హైదరాబాద్ లో వేయించారు కానీ ఆ ప్రదర్శన చూసి నాకే సిగ్గేసింది. అంచేత ఈ సారి ఇండియా ట్రిప్ లో నాటికలు కొన్ని వేయిస్తే ఎలా ఉంటుందా అనే దురాలోచన రాగానే తనికెళ్ళ భరణి, వంశీ రామరాజు గారు, మా కాకినాడ యంగ్ మెన్స్ హేపీ క్లబ్ & దంటు కళాక్షేత్రం ప్రెసిడెంట్ దంటు భాస్కర్ ని సంప్రదించగా అందరూ ఏకగ్రీవంగా సూచించిన పేరు ప్రముఖ సినీ, రంగస్థల,బుల్లి తెర నటులు ఉప్పులూరి సుబ్బరాయ శర్మ గారి పేరే. ఆయనఈ నాడు తెలుగు రాష్ట్రాలలో నాటకాన్ని భుజాన వేసుకుని అహర్నిశలూ నాటకాల ఉన్నతికి పాటుపడుతున్న సీనియర్ నటులు. వెంటనే ఆయన్ని సంప్రదించడం, నా 30 నాటికలూ ఆయనకి పంపించడం, వాటిల్లో ఆయన ఐదు నాటికలు ఎంపిక చెయ్యడం, వంగూరి చిట్టెన్ రాజు రచించిన "అమెరికామెడీ నాటికోత్సవాలు" అనే పేరిట కాకినాడలో రెండు రోజులు (సెప్టెంబర్ 6-7,2025) హైదరాబాద్ లో రెండు రోజులు(సెప్టెంబర్13-14, 2025) ఐదు నాటికల ప్రదర్శనకి టకటకా ఏర్పాట్లు జరిగిపోయాయి. సుబ్బరాయశర్మగారు ఎంతో శ్రమ పడి. తెలుగు నాట నాటకాలు

ఆడుతున్న పది, పదిహేను నాటక బృందాలని సంప్రదించి ఏ నాటిక ఏ బృందం వారు వస్తే బావుటుందో ఎంపిక చేసి ఆయా బాధ్యతలని వారికి అప్పగించారు. ఆ నాటికల వివరాలు, వాటిని యూ ట్యూబ్ లో ప్రత్యక్ష ప్రదర్శన లింక్స్ ఈ క్రిందన ఇచ్చాను. సమయమూ,ఆసక్తీ ఉన్న వారు తప్పకుండా చూసి ఆనందించండి. ఇవన్నీ వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా యు ట్యూబ్ చానెల్ లో ఉన్నాయి.

బామ్మాయణం అను సీతా కల్యాణం; https://www.youtube.com/watch?v=jI3Ibp1nuRQ&t=1172s

మగపాత్ర లేని నాటిక: https://www.youtube.com/watch?v=dkLiVlF60LM

భార్యాబాధితుల సంఘం: https://www.youtube.com/watch?v=TC8DXD4uBtU

సన్యాసి ఎందుకు నవ్వాడు: https://www.youtube.com/watch?v=NWL8vAHp7ho

యమసభ: https://www.youtube.com/live/JiRXWCrZJek






ఈ సందర్భంగా కాకినాడలో తనికెళ్ళ భరణికి, హైదరాబాద్ లో సుబ్బరాయశర్మ గారికీ జీవన సాఫల్య పురస్కార ప్రదానం జరిగింది. ఈ రెండు నగరాలలో జరిగిన నాటికోత్సవాలకి అన్ని పత్రికలూ విస్తృతమైన వార్తా కథనాలు ప్రచురించాయి. హైదరాబాద్ ప్రదర్శనలకి నా సహ రచయిత్రి బలభద్రపాత్రుని రమణి గారు విచ్చేశారు. నవ్వేశారు. నవ్వుకున్నారు.

ఈ నాటికోత్సవాల ముందు ప్రముఖ సాహితీ వేత్త డా. సి.మృణాళిని నాతో జరిపిన "అక్షరయాత్ర" ముఖా ముఖీ I-Dreams Channel లో ప్రసారం అయింది. ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది లింక్ లో వినవచ్చు.

https://www.youtube.com/watch?v=JRgf69hlMN4&list=PLSPuDpldWomuwcl1UzEwomAxmQRJWCfIu&index=1

ఈ వ్యాసం కాకినాడ నుంచి వ్రాస్తున్నాను....అంచేత కాస్త సొంత డబ్బా ఎక్కువ అయింది కానీ...అప్పుడప్పుడు డప్పు వాయించుకోవాలిగా!

**COMMENTS**